## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెల్లార్లు జాగారమే..



డోర్నకల్: మూడు గంటల కరెంట్ కావాలని, 10 హెచ్‌పీ మోటరు పెట్టుకుంటామని మేము రేవంత్‌రెడ్డికి చెప్పామా? పెద్ద మోటరు కొనే సొమ్ము మాకు లేదు. 10 హెచ్‌పీ మోటరుతో వచ్చే నీళ్లు మిర్చి తోట కట్టేదెట్లా. కాంగ్రెసోళ్లకు వ్యవసాయంపై అవగాహన లేని పిచ్చి కూతలు కూస్తున్నారు. కాంగ్రెస్ వస్తే పంట పొలాల వద్ద తెల్లార్లు జాగారం చేయాల్సిందే. సాగు భూమిలో నాగలి పట్టి ఆరుగాలం శ్రమించి పంటలు పండిచే రైతులకు తెలుస్తది కష్టం విలువ. ఖద్దరు చొక్కాలు వేసుకొని పొలం గట్లపై కుర్చొని మాట్లాడే కాంగ్రెసోళ్లకేమి తెలుస్తది. ఇప్పుడు రైతుల కరెంట్ కష్టాలను తీర్చిన బీఆర్ఎస్ ప్రభుత్వమే మాకు కావాలి. మూడోసారి సీఎం కేసీఆర్ సార్ రావాలి.

*–బొర్ర శ్రీనివాస్, రైతు, డోర్నకల్*

## ధరణి పోతే రైతు బతుకు ఆగమే



నర్సింహులపేట: ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రూపాయి ఖర్చు లేకుండా భూమి రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. గతంలో ఇలాంటి సౌలత్ లేకుండే. అప్పుడు పట్వారీకి ఇంత ఇస్తే పహాణీ ఇచ్చేటోళ్లు. ఇప్పుడు ఆఫీస్‌కు పోను అవసరం అసలే లేదు. మీ సేవకు పోతే వన్‌బీ ఇస్తున్నారు. కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి ద్వారా మాకు న్యాయం జరిగింది. గతం లో ఎవరి పేరుమీద ఎంత భూమి ఉందో తెలిసేదికాదు. నా భూమి నాకే రావాలంటే తిప్పలు పడ్డా. ధరణి ఉండాలంటే సీఎంగా కేసీఆర్ సార్ ఉండాలే. కాంగ్రెసోళ్లకు అధికారం ఇస్తే బాధలు కొనితెచ్చుకోవడమే. ధరణిలో ఉన్న ప్రకారం ఎకరానికి ఏటా రూ.10 వేలు బ్యాంకులో పడుతున్నాయి. మళ్ల కేసీఆర్ సార్ వస్తరు.. సీఎం కూడా ఆయనే..

*–జాటోత్ సీతారాం, రైతు, ఎర్రచకృతండా, నర్సింహులపేట*





పెద్దనాగారంలో ప్రచారం నిర్వహిస్తున్న యాదగిరిరెడ్డి, నాయకులు

## బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి

నర్సింహులపేట: బీఆర్ఎస్‌ను ఆదరిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అ న్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు పెద్దనాగారం, పడమటిగూడెం, ఫకీరతండా, బొజ్జన్నపేట, కౌసల్యదేవిపల్లి గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈవీఎంలో ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కలిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ చెరువులు, కుంటలకు సాగునీరు తీసుకొచ్చారని, అభివృద్ధిని కేవలం తొమ్మిదిన్నర ఏళ్లలోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలు, తండాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యాదగిరిరెడ్డి, దేవేందర్, దామోదర్‌రెడ్డి, మరిపెడ ఎంపీపీ, అరుణ, జ్యోతి, మంజుల, నిత్యమ్మ, రజితారెడ్డి, యాదలక్ష్మి, మధురెడ్డి, రమేశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, సంజీవరెడ్డి, వీరస్వామి, శ్రీశైలం, విక్రమ్, మధు తదితరులు పాల్గొన్నారు.



పడమటిగూడెం చారీతండాలో ప్రచారం చేస్తున్న మహిళా నాయకులు

## దంతాలపల్లిలో జోరుగా ప్రచారం



వాల్యతండాలో ప్రచారం నిర్వహిస్తున్న నిత్యమ్మ

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల, రేపోణి, పెద్దముప్పారం, దాట్ల, దంతాలపల్లి, బీరిశెట్టిగూడెం, ఆగపేట, గున్నెపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌కు మద్దతుగా కోడలు నిత్యమ్మ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి గడపకూ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించి గెలిపించాలన్నారు. అదేవిధంగా రెడ్యానాయక్‌కు మద్దుతు తెలుపుతూ కళాకారులు గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రచార రథంపై ఆట, పాటలతో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు మంజుల, అరుణ, రాణి, జ్యోతి, గిర్వాణి, సొసైటీ మీడియా అధ్యక్షుడు రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



రేపోణిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కేసీఆర్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి

- రూ. వేల కోట్లతో ప్రగతి పనులు
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే రెడ్యానాయక్‌ను ఆదరించాలి
- భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో ప్రజాప్రతినిధులు, నాయకులు



మరిపెడ: గాలివారిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న నారెడ్డి కవితారెడ్డి, నాయకులు

మరిపెడ, నవంబర్ 23: సీఎం కేసీఆర్ పాలనలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, గ్రామ పంచాయతీల్లో మెరుగైన పాలన కొనసాగుతున్నదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎల్లంపేట లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గ్రామ ప్రజలకు వివరించి ప్రచారం చేశారు. ఇంటింటికీ సన్నబియ్యం, రూ.400కే వంటగ్యాస్, రూ. 16వేల రైతు బంధు తదితర సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆసరాగా నిలుస్తాయన్నారు. జీపీలకు మహర్దశ ఏర్పడిందన్నారు.



మరిపెడ తానంచరల్లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ శారద

***బీఆర్ఎస్‌తోనే మహిళా సంక్షేమం: జడ్పీటీసీ***

మహిళా సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని జడ్పీటీసీ తేజావత్ శారద, పార్టీ జిల్లా నాయకులు గుడిపూడి మంజులా నవీన్, నారెడ్డి కవితారెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటువేసి రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరుతూ తానంచర్ల, గాలివారిగూడెం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. రూ.5016, దివ్యాంగులకు రూ.6016 పింఛన్లు, సౌభాగ్యలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.3వేల జీవనభృతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

***కేసీఆర్ రైతుల పక్షపాతి : ఏఎంసీ డైరెక్టర్***

రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు, 24గంటల ఉచిత కరెంట్, అన్నదాతలకు పంట పెట్టుబడుల కోసం రూ.16వేల రైతుబంధు అందించే ముఖ్యమంత్రి దేశంలో కేసీఆర్ మాత్రమేనని కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అన్నదాతలకు అన్నీ తానై వ్యవహరిస్తున్న సీఎం కేసీఆర్ కర్షకుల పక్షపాతి అన్నారు.



మరిపెడలో కరపత్రాలు పంచుతున్న కేసముద్రం మార్కెట్ కమిటీ డైరక్టర్ మహిపాల్‌రెడ్డి, నాయకులు

***కేసీఆర్‌తోనే ప్రగతి : నరేశ్‌రెడ్డి***


సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ ప్రగతి సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని 12,13వ వార్డుల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. స్థానికుడైన ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుగులోత్ సింధూరా కుమారి, వైస్ ఛైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఓడీసీఎంఎస్ మజీ ఛైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, పానుగోత్ రాంలాల్, ఉప్పల నాగేశ్వరరావు, జీ శ్రీనివాస్‌రెడ్డి, ఎం వీరారెడ్డి, సీ వెంకన్న, కే మధు, వెర్మరెడ్డి రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

***ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం***

కురవి(సీరోలు): సీరోలు మండలంలోని చింతపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ నమూనా బ్యాలెట్‌ను ప్రదర్శిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, పార్టీ గ్రామఅధ్యక్షుడు బాలాజీ, సోషల్ మీడియా ప్రతినిధి నరహరి, మాజీ ఉపసర్పంచ్ సతీశ్ గౌడ్, మామిండ్ల వెంకన్న, కాంపల్లి సొసైటీ మాజీ ఛైర్మన్ బీకోజీ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ: మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న నరేశ్‌రెడ్డి, నాయకులు



కురవి: చింతపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్‌తోనే ఇంటింటా సంక్షేమ పథకాలు

డోర్నకల్: బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్‌తోనే అభివృద్ధి, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాయని మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ లాలూమియా అన్నారు. గురువారం తోడేళ్లగూడెంలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని, హ్యాట్రిక్ విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ రమేశ్, పగడాల రామారావు పాల్గొన్నారు.



తోడేళ్లగూడెం గ్రామంలో ప్రచారం చేస్తున్న లాలూమియా ,నాయకులు